RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

(RNI:TGTEL/25/A0237)

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి145 పేజీలు 04సోమవారం10నవంబర్2025

## త్వరలో 4వేల పెన్షన్



మన సాక్షి గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా జగ్గారెడ్డి ప్రచారం చేశారు. వృద్ధులకు 4వేల పెన్షన్, మహిళలకు రూ.2,500 సాయం గురించి సోషల్ మీడియాలో అడుగుతున్నారు. ఈ హామీల హామీలుకు సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నారు. 4వేల పెన్షన్ ఇచ్చేందుకు త్వరలో ఒక ముహూర్తం చేస్తారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాల అమలుకు బడ్జెట్ సమకూర్చుకునే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు అనే దాంట్లో ఎలాంటి అనుమానం లేదు. 4వేల పెన్షన్, మహిళలకు 2వేల 500 సాయం కానివ్వండి.. వీటిని త్వరలో అమలు చేస్తారు.

## కేసీఆర్ పిలిస్తే వెళ్తా..



మన సాక్షి గొంతుక డెస్క్ కెసిఆర్ తన తండ్రి అని పిలిస్తే తప్పకుండా వెళతానని, రాజకీయంగా వెళ్లే పరిస్థితి మాత్రం లేదని కవిత స్పష్టం చేశారు. బీఆర్ఎస్ లో నన్ను ప్రోటోకాల్ పేరుతో నిజామాబాద్ కే కట్టడి చేశారని, ఒక టీచర్ ని కూడా ట్రాన్స్ఫర్ చేసుకున్న పరిస్థితి లేదని, ఇంకా అవినీతి ఎక్కడ చేస్తానంటూ ప్రశ్నించారు.వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవనాన్ని 1100కోట్ల రూపాయల నుండి 1700కోట్లకు పెంచారని, హరీష్ రావు బినామీ కంపెనీకి దాన్ని అప్పగించారని దీనిపై విజిలెన్స్ విచారణ చేయాలని, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తనలో ప్రశ్నించే తత్వం మారలేదు అన్నారు.

## శ్రీలీల ఐటెం సాంగ్..
# కేటీఆర్ ప్రచారం ఒక్కటే

### 2034 వరకు అధికారంలో మేమే



మన సాక్షి గొంతుక డెస్క్ ఉపఎన్నికల్లో కేటీఆర్ చేస్తున్న ప్రచారాన్ని కేటీఆర్ ఐటం సాంగ్‌తో పోల్చారు. ఆ హీరోయిన్ ఐటం సాంగ్‌కు..కేటీఆర్ ప్రచారానికి తేడా లేదన్నారు.శ్రీలీల ఐటమ్ సాంగ్‌కు..కేటీఆర్ ప్రచారానికి తేడా లేదన్నారు. సొంత చెల్లిని, మాగంటి తల్లిని అవమానించిన కేటీఆర్ మహిళలకు రక్షణ కల్పిస్తాడా అని ప్రశ్నించారు.కాళేశ్వరం కూలేశ్వరం అయిందని, డబ్బులన్నీ ఎక్కడికి పోయాయని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి జరగలేదని.. తమకు ఈసారి అవకాశం ఇస్తే జూబ్లీహిల్స్ ప్రాంతాన్ని వందల కోట్లతో అభివృద్ధి చేసి చూపిస్తామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.2034జూన్ వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



## మహిళల కోసం వడ్డీ లేని రుణాలు

మన సాక్షి గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు వేగంగా అమలవుతున్నాయని సీతక్క తెలిపారు.ప్రతి మహిళ మహిళా సంఘంలో చేరాలన్నారు. ఫ్రీ లోన్ ఇచ్చి మీ చేత వ్యాపారాలు పెట్టిస్తామని,మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఇస్తుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## కుంకీ ఏనుగులతో
# పవన్ కళ్యాణ్

మన సాక్షి గొంతుక డెస్క్ ముసలమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన పవన్ కళ్యాణ్ అక్కడ కుంకీ ఏనుగుల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించి ఎంతగానో హ్యాపీ ఫీల్ అయ్యారు.కుంకీలకు స్వయంగా ఆహారం అందించి ఆయన ఆనందించారు. ఈ విన్యాసంలో భాగంగా క్రమబద్ధంగా ముందుకు సాగుతూ కుంకీ ఏనుగులు వరుసగా వస్తూ ఘీంకారం చేస్తూ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్న పవన్ కళ్యాణ్ కి సెల్యూట్ చేశాయి. కుంకీఏనుగులకు పవన్ స్వయంగా బెల్లం ఆహారం అందించారు. ఇక గజరాజుల ఆశీర్వచనం కూడా పవన్ ఎంతో ప్రేమగా తీసుకున్నారు.





## అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లతో కలిసి బహిరంగ చర్చకు సిద్ధమనికేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు.ప్రతీ ఎన్నికల సమయంలో తెలంగాణకు కేంద్రం న్యాయం చేయలేదని, కేంద్ర మంత్రిగా తాను అడ్డంకిగా మారానని బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పదే, పదే ఆరోపణలు చేస్తున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్నవేనని కిషన్ రెడ్డి ఖండించారు.



## ఆయన సీటుకే గ్యారెంటీ లేదు

మన సాక్షి గొంతుక డెస్క్ ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూల్చే రాజ్యం వచ్చింది, హైడ్రా పేరుతో వేల ఇళ్లు కూలగొట్టారు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మరో మూడేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారో, 3 నెలలే ఉంటారో తెలియదు.. ఆయన సీటుకే గ్యారంటీ లేదు అని కేటీఆర్ విమర్శించారు."మరో మూడేళ్లు ఉంది నా ప్రభుత్వం అని సీఎం రేవంత్ అంటున్నారు. మీరు జూబ్లీహిల్స్ లో గట్టిగా దిమ్మతిరిగేలా కొడితే మూడేళ్లు ఉంటాడో, మూడు నెలలే ఉంటాడో.. ఆయన సీటుకే గ్యారంటీ లేదు. మూడేళ్లు అంట.. మూడేళ్లు.. అంత సినిమా లేదు.. ఆల్ రెడీ ఢిల్లీలో కత్తులు నూరుతున్నారు. నల్గొండ, ఖమ్మం కాంగ్రెస్ నాయకులు సీఎం కుర్చీ లాగేందుకు రెడీ అవుతున్నారట.

# భారత రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అమలుపరచాలి.





జగిత్యాల జిల్లా నవంబర్ 09 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లోప్రతి ఆదివారం ఆవుల సత్యం మాజీ వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్మరణం కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా కండ్లే గౌతమ్ కృష్ణ రావు రిటైర్డ్ హెడ్మాస్టర్ గొల్లపెల్లి మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల,వేసి నివాళ్లు అర్పించరు. అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని మండల కేంద్రంలోను ప్రతి ఆదివారం జరిగె అంబేద్కర్ స్మరణం కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన శ్రీ కండ్లే గౌతం కృష్ణ రావు రిటైర్డ్ హెడ్ మాస్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పీఠికను సభ్యులు అందరి చేత చదివి వినిపించారు.వారు మాట్లాడుతూ గౌరవ అంబేద్కర్ మన దేశానికి గొప్ప భారత రాజ్యాంగన్ని అందించారు.ఈరోజు మనదేశంలో భారత రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం పట్లనే రిజర్వేషన్ ఫలాలను అందుకోలేకపోతున్నామని తెలిపారు. చౌటపల్లి తిరుపతి మాట్లాడుతూ బహుజనులకు అట్టడుగు వర్గాలకు అంబేద్కర్ ఒక దిక్సూచి అంబేద్కర్ను కొందరి వాడిగా కాకుండా అందరివాడుగాచూడాలి వారు ఇచ్చిన భారత రాజ్యాంగంలోని బహుజనులకు స్వాతంత్ర్యంగా ఉండగలుగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ వాదులు ఆవుల సత్యం కి అభినందనలు తెలిపారు.హాజరైన బహుజనులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో కొంఢ్రా తిరుపతి అధ్యాపకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంపెల్లి హనుమండ్లు,వికలాంగుల జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర రాజయ్య,కచ్చు కొమురయ్య, చౌటపల్లి తిరుపతి, ప్రజా సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు బోనగిరి మల్లారెడ్డి, బాబు జగ్జీవన్ రామ్ సంఘం గౌరవాధ్యక్షుడు తాండ్ర కిరణ్, శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చెవులమద్ది సంతోష్, బాబు జగ్జీవన్ రామ్ ఉపా అధ్యక్షుడు నలవాల రమేష్,రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం, అంబేద్కర్ పట్టణ అధ్యక్షులు గంగాధర మధుసూదన్,ఆవుల చంద్రశేఖర్, సాతల్ల లచ్చయ్య,గడ్డం గంగాధర్,సామల వీరస్వామి, ఎరవేణి కన్ను,భోజనపు శ్రీనివాస్, దావుల రాకేష్ కుమార్, ఆవుల రాజశేఖర్, సరసాలు అనిల్ రెడ్డి, జేరిపోతుల అనిల్, నరసయ్య,గొల్లపల్లి అంజయ్య,అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# టంగటూరు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా బద్దం మాణిక్య రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల పరిధిలోని టంగటూరు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా బద్దం మాణిక్య రెడ్డిని పార్టీ కార్యకర్తలు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నారెగూడెం వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా నీరటి వెంకటేష్, కోశాధికారిగా తంగడపల్లి శ్రీరామ్, జాయింట్ సెక్రటరీగా ఎలిమెల నరహరి నియమితులయ్యారు. గ్రామ యూత్ కమిటీ అధ్యక్షుడిగా బద్దం శ్రీరామ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శేరిగూడ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా నీరటి మల్లికార్జున్, కోశాధికారిగా రంగయ్యగారి పూర్ణచందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా ఈరగల్ల జనార్ధన్, ఉపాధ్యక్షుడిగా సురేందర్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నంకరాజు, ఉపాధ్యక్షుడిగా నీరటి మహేందర్ లను ఎన్నుకున్నారు. మైనార్టీ అధ్యక్షుడిగా అవేజ్, సోషల్ మీడియా ప్రచార కార్యకర్తగా బద్దం వికాస్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదారులుగా ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్, మల్లప్ప, నర్సింలు, గోపాల్, నర్సింలు, మల్లారెడ్డి, సంగప్ప, ప్రభు, రాంరెడ్డి, సత్తయ్య గౌడ్, కావలి మహి, బలవంత్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీశైలం, గోపాల్, కిష్టయ్య, కాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సత్తిరెడ్డి, రఘుపతి రెడ్డి, విట్టల్ రెడ్డి, సురేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బద్దం మాణిక్య రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నుకోబడిన వారందరూ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.



మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని.కార్పొరేషన్ ఏరియా.నవంబర్ 12 న కరీంనగర్ లో లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగే సమావేశంలో వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొనాలి.ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్.గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచుకుంటే నవంబర్ 12 తర్వాత ఆందోళన కార్యక్రమాల తో పాటు అవసరమైతే సమ్మె కు పిలుపు నిస్తామని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ హెచ్చరించారు. ఆదివారం గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో జరిగిన హమాలీ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ కు హమాలీ వర్కర్స్ కు కూలీ రేట్లు పెంచాలని కోరినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. హమాలీ వర్కర్స్ కు కూలీ రేట్లు పెంచమంటె హమాలీలను దొంగలుగా చిత్రీకరిస్తూ అవమాన పరుస్తున్నారని ఆయన ఆరోపించారు. హమాలీ వర్కర్స్ కు కూలీ రేట్లు పెంచకుండా వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ నాయకులు నిర్లక్ష్యం చేస్తూ శ్రమ దోపిడి, ఆర్థిక దోపిడీ చేస్తూ హమాలీ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇట్టి విషయంలో లేబర్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, కమీషనర్ ఈ నెల 12 న కరీంనగర్ లో వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ నాయకులను మరియు హమాలీ వర్కర్స్ యూనియన్ తో సమావేశం ఏర్పాటు చేశారని, ఇట్టి సమావేశంలో వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొని హమాలీ వర్కర్స్ కు కూలీ రేట్లు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే నవంబర్ 12 తర్వాత హమాలీ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) పక్షాన వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ కు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అవసరమైతే సమ్మె కు పిలుపు నిచ్చి మార్కెట్ ను బంద్ చేయిస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, గాలిపెల్లి సతీష్, రాంచందర్, జానీమియ, బండారి రవి తదితరులు పాల్గొన్నారు.



# బాసర అమ్మవారి సన్నిధిలో కొండకల్ జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు కమలేష్ తొలి అష్టావధానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో జరిగిన బాసర కవి యాత్రలో భాగంగా బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో ఆదివారం అనంత వ్యవస్థాపకులు దొరవేటి అధ్యక్షతన డా. బొచ్కర్ ఓం ప్రకాష్ సంచాలకత్వంలో శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు కమలేష్ తొలి అష్టావధాన కార్యక్రమం నిర్వహించారు. అష్టావధానంలో వృక్షకులుగా కడియాల మధుసూదన్ రావు, భూమయ్య, మల్లేశం, నరసయ్య, పల్లె శీనయ్య, వెంకన్నగారి జ్యోతి, గణపురం రాజేందర్, మధుర శ్రీనివాస్ పృచ్ఛకులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అనంత సాహిత్య సాంస్కృతిక వ్యవస్థాపక అధ్యక్షులు డా. తూర్పు మల్లారెడ్డి, అధ్యక్షులు ఆశీర్వాదం, ఉపాధ్యాయులు సత్యం, చంద్రశేఖర్, హన్మంతు, అనురాధ, సురేష్ ఉన్నారు.

# మోటార్ సైకిల్ ర్యాలీ,విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు



తిరుమలయపాలెం 09 నవంబర్ //మన సాక్షి గొంతుక న్యూస్// విప్లవ మేధావి ప్రతిఘటనోద్యమ దళపతి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) వర్ధంతి తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలులో ఘనంగా న్యూడెమోక్రసీ నివాళులర్పించడం జరిగింది ముందుగా వివిధ గ్రామాలలో మోటార్ సైకిల్ తో విస్తృతంగా ర్యాలీ నిర్వహించి అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ తిరుమలాయ పాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అధ్యక్షుతన న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే తిరుమలాయపాలెం మండలంలో భూస్వాములకు. పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడారని నాటి దొర పెత్తందారీ స్వభావంతో ఉన్న%శీ% నాగేశ్వరరావు, భువనసుందర్ రెడ్డిలకు వ్యతిరేకంగా పోరాడారని ఈ దేశంలో ఉన్నటువంటి ఆర్థ వలస అర్థ భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించి ఆ స్థానంలో వ్యవసాయక విప్లవాన్ని ఇరుసుగా చేసుకుని కార్మిక వర్గ నాయకత్వాన నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని భావించి అందుకు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పందానే సరియైన మార్గమని అది ప్రతిఘటన ఉద్యమ సిద్ధాంత అవగాహనతోనే సాధ్యమవుతుందని 1968లో అజ్ఞాతంలోకి వెళ్లాడు గోదావరి లోయ పరివాహ ప్రాంతంలో ఆత్మరక్షణ దళాలు ఏర్పాటు చేసి ఆ దళాలకు అధిపతిగా ఉంటూ పేదలకు10 లక్షల ఎకరాలు భూములు పంచడం కోసం కృషి చేసాడని అన్నారు. ఆనాడు పార్టీలో అతివాద,మితవాద, అవకాశవాద.చీలిక వాదులకు. వ్యతిరేకంగా పోరాడారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేందర్ ప్రసాద్ ఖమ్మం,పాలేరు డివిజన్ కథ్యదర్శిలు కోలా లక్ష్మినారాయణ, బజ్జూరి వెంకట రామిరెడ్డి జిల్లా నాయకులు సుదర్శన్, వెంకన్న, మోహన్ రావు, రావు, శుభహన్, లక్ష్మి, డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్.అచ్చా ఉప్పలయ్య,రామస్వామి, పోలేపంగు నాగయ్య, పేరం వెంటేశ్వర్లు, సబ్బీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# ఐద్వా మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్జనవరి 25 నుండి 28 తేదీలలో తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి హైదరాబాద్ నగరంలో జరగనున్నాయి.మహిళా సంఘం జాతీయ మహాసభల జయప్రదం కోరుతూ మహిళా సంఘం ఐద్వా మధిర నియోజకవర్గ కార్యదర్శి పయ్యావుల ప్రభావతి అధ్యక్షులు జొన్నలగడ్డ సునీత మండల కార్యదర్శి గౌడరాజు ధనలక్ష్మి మండల నాయకులు తేజావత్ శ్రీదేవి మాలావత్ బాలి కృష్ణకుమారి మరియు మహిళా సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.



మన సాక్షి గొంతుక గోదావరిఖనిఆకెనపల్లి గ్రామంలో బొడ్రాయి,భూలక్ష్మి,మహాలక్ష్మి ప్రతిష్టపాన దాతలు గాదె స్రవంతి–సుధాకర్ నిర్వహించిన భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొనే అవకాశం లభించడం నా భాగ్యంగా భావిస్తున్నాను:–మనాలి ఠాకూర్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం, భక్తులను ఉద్దేశించి మాట్లాడినప్పుడు నేను ఒక విషయం గుర్తు చేసుకున్నాను మన గ్రామ దేవతలు కేవలం భక్తి ప్రతీకలు మాత్రమే కాదు, మన గ్రామాల ఆత్మ, మన సంస్కృతికి ప్రాణం. ప్రతి ఇంటిలో శాంతి, సౌభాగ్యం, సుభిక్షం నెలకొనాలని, ఆకెనపల్లి గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని భూలక్ష్మి అమ్మ ఆశీర్వదించమని ప్రార్థించాను. భక్తి, సేవ, సామాజిక బాధ్యత ఇవే మక్కాన్ సింగ్ సేవా సమితి యొక్క నిజమైన బలం.ప్రతి కార్యక్రమం వెనుక ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయడం మా ధ్యేయం.మనాలి ఠాకూర్ గారుచైర్మన్, మక్కాన్ సింగ్ సేవా సమితి.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్, బీజేపీ యువత భారీగా బీఆర్ఎస్‌లో చేరిక

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో 200 మంది యువకులు పార్టీ కండువా కప్పుకున్నారు



శంషాబాద్, నవంబర్ 9 (మన సాక్షి గొంతుక):శంషాబాద్ మండల పరిధిలోని నరు?డా, చౌదరిగూడా, కాచారం గ్రామాల నుంచి కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన సుమారు 150 నుంచి 200 మంది యువకులు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి కార్తీక్ రెడ్డి సమన్వయంలో, రాష్ట్ర మాజీ గృహశాఖ మంత్రి, శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో ఈ చేరికలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మాట్లాడిన సబితా ఇంద్రారెడ్డి… “పదేళ్ల పాటు తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల హృదయాలను గెలుచుకుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రజల ఆకాంక్షలను తుంచేస్తోంది. అందుకే ప్రజలు, ముఖ్యంగా యువత మళ్లీ బీఆర్ఎస్ వైపు మొగ్గుతున్నారు” అని విమర్శించారు.ఆమె మరింత మాట్లాడుతూ… “యువతకు అవకాశాలు కల్పించి, తెలంగాణను ప్రపంచ పటంలో నిలిపిన నాయకుడు కేటీఆర్. అమెరికాలో కనబడే అభివృద్ధి స్థాయిని మన హైదరాబాదులోనే చూపించిన దూరదృష్టి కలిగిన నాయకుడు ఆయన” అని కొనియాడారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ దిద్యాల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల మోహన్ రావు, డీసీసీబీ డైరెక్టర్ బి. సతీష్ కుమార్, పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ డి. సత్యనారాయణ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, చౌదరిగూడ గ్రామ అధ్యక్షుడు గోపాల్, నరు?డా గ్రామ అధ్యక్షుడు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.పార్టీలో చేరినవారిలో:నార్కోడ గ్రామం నుంచి: చెంగలి సాయికృష్ణ, ఉదయ్, మనీష్, గిరి, మనీ, సాయి, హరీష్, విజయ్,మహేష్.చౌదరిగూడా గ్రామం నుంచి: ఏ. రమేష్, సంతోష్, రామకృష్ణ, సుధాకర్, జంగారావు, నర్సింగ్, నిఖిల్, బాలు, రాములు, రాజశేఖర్.కాచారం గ్రామం నుంచి: కుమ్మరి మహేష్, తాళ్ల మహేష్, కే. మహేష్, మహేందర్, నవీన్, గిరి, మనీ, సాయి, హరీష్, విజయ్, ఎన్. మహేష్, రషీద్ ఖాన్, మధు గౌడ్, సిద్ధు యాదవ్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు.ఈ కార్యక్రమంలో జంగయ్య, శ్రీశైలం, ఆనంతుల రమేష్, బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి బిఆర్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుంది

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామానికి చెందిన ఈర్లపల్లి సత్తయ్య (డ్రైవర్) అకాల మరణం తెలిసిన విషయమే, ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి వారి కుటుంబానికి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తయ్య మరణం కుటుంబానికి తీరని లోటని, బిఆర్ఆర్ ఫౌండేషన్, వారి కుంటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని తన వంతు సహాయంగా బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోరిగే రమేష్, చంటి,గణేష్, భరత్,నరేష్, చందు,విజయ్,శ్రీకాంత్,రాజు, కిరణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కమ్మ వారి కార్తీక వనభోజనాలు





షాద్‌నగర్, నవంబర్ 9 (మన సాక్షి గొంతుక)రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో కమ్మ సేవా సమితి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపీ శేషయ్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉత్సాహంగా జరిగింది. ఉదయం భాను శర్మ ఆధ్వర్యంలో ధాత్రి పూజను ఉసరి చెట్టు వద్ద నిర్వహించగా, అనంతరం నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు.గాయకులు, గాయని సమూహం వినోదాత్మక గీతాలతో సందడి చేయగా, రాగిణి శర్మ నేతృత్వంలోని కూచిపూడి నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా వరల్డ్ ఎగ్ కమిషన్ చైర్మన్ చిట్టూరి సురేశ్ రాయుడు, తెలంగాణ పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మాయాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ హాజరయ్యారు.ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఎన్ని పనులు ఉన్నా షాద్‌నగర్ కమ్మ బంధువులతో ఉన్న అనుబంధం మరిచిపోలేనిది. రెండు తెలుగు రాష్ట్రాల్లో లేని విధంగా మహిళలు స్వంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం” అన్నారు.అలాగే పౌల్ట్రీ రైతుల పన్ను రద్దు కమ్మ సేవా సమితి కృషి ఫలితమని వివరించారు. కొంతమంది కావాలనే విమర్శలు చేస్తున్నప్పటికీ, సేవామార్గంలో నిరంతరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కమ్మ మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నారోగ్యంతో బాధపడుతున్న ప్రైవేట్ లెక్చరర్ శివకుమార్‌కు రూ.25,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆ ఔదార్యాన్ని చూసి ఇతరులు కూడా కలసి రూ.1.5 లక్షల సహాయం అందించారు. గాంధీ గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి, శివకుమార్ ఆపరేషన్ ఖర్చును ప్రభుత్వ నిధుల ద్వారా కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాతూరి వెంకట్రావు, పినపాక ప్రభాకర్, గుదే వసంతరావు, బండారుపల్లి నాగేశ్వరరావు, వట్టికూటి రామసుబ్బారావు, వట్టికొండ ఎర్రయ్య, హరికుమార్, శశి, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, కొత్త ప్రభాకర్, మక్కపాటి మల్లేశ్వరరావు, కట్టా హరి, కొత్రపాటి శ్రీను, మలినేని సాంబశివరావు, పాతూరి భ్రమయ్య, పాతూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ధ్వంసమైన ఆలయాల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహణ

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.బీజేపీ పార్టీ సామారపు లావణ్య అరుణ్ కుమార్ గౌతమి నగర్ మున్సిపల్ పరిధిలోని 23వ డివిజన్ ప్రగతినగర్‌లో మూడు చోట్ల అతి పైశాచికంగా కూలగొట్టిన మైసమ్మ ఆలయాల ప్రదేశాలను నేడు కాలనీ వాసులతో కలిసి సందర్శించాము.హిందూ గ్రామ దేవతల గుళ్లపై జరిగిన ఈ దారుణ చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాను.ఇది హిందూ సమాజం యొక్క ఆధ్యాత్మిక భావాలపై జరిగిన అత్యంత అవమానకరమైన దాడి.ఈ సందర్భంగా భక్తుల మహిళల చేత శుద్ధి కార్యక్రమం, దూప దీప నైవేద్యాలు, మరియు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ప్రజల విశ్వాసానికి ప్రతీకలైన ఈ ఆలయాలను కూలగొట్టడం హిందూ సంస్కృతిని అవమానపరచడం వంటిదని మేము స్పష్టంగా చెబుతున్నాము.ప్రభుత్వం తక్షణ విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. హిందూ దేవాలయాల రక్షణకు, గ్రామ దేవతల గౌరవానికి మేము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాము.

# అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌కే ఓటువేయండి”



హైదరాబాద్, నవంబర్ 9 మన సాక్షి గొంతుక)జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పక్షాన ప్రచారం వేగం పెరిగింది. రహమత్‌నగర్‌లో జరిగిన ఇంటింటి ప్రచారంలో కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి. విజయ్‌కుమార్ పాల్గొని ఓటర్లను ఆకర్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను నమ్మొద్దు… మోసపోవద్దు. నమ్మి ఓటు వేస్తే నట్టేట ముంచుతారు. అభివృద్ధి కావాలో, హైడ్రా కావాలో నిర్ణయం మీ చేతుల్లోనే ఉంది,” అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో ప్రజలు సుభిక్షంగా జీవించారని, గ్రామీణాభివృద్ధి, పథకాల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిభ కనబర్చిందని చెప్పారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని విజయ్‌కుమార్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను మరిచి ప్రజలను మోసం చేసిందని, ఆ పార్టీ పాలన ప్రజల నమ్మకాన్ని తుంచిందని విమర్శించారు.ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కేటీఆర్ సేన నేతలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు.

# కరాటే శిక్షణ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 09, (మనసాక్షి గొంతుక)శీతకాల కరాటే శిక్షణ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ కరాటే మాస్టర్ పెసరు సారయ్య అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో సారయ్య మాట్లాడుతూ డ్రంకెన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ షౌలింగ్ కుంగ్ ఫూ ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి జంట పట్టణాల్లో శీతకాల కరాటే శిక్షణ శిభిరాలు ప్రారంభిస్తున్నమని తెలిపారు. ఈ సదవకాశాన్ని యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేటి సమాజంలో విద్యార్థులకు విద్యతో పాటు మార్షల్ ఆర్ట్స్ కరాటే కూడా చాలా అవసరం అన్నారు. మహిళలపైజరుగుతున్న అత్యాచారాలనుఎదుర్కొనేందుకు సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో ఉపయోగ పండుతుందని తెలిపారు. క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ ద్వారా విద్యార్థులకు శారీర దృఢత్వం మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. నవంబరు 15 నుండి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని వివరాలకు 98664 15912, 89192 37751. 8985 636823 ఈ నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు వంగ శ్రీనివాస్ గౌడ్, పోడాల రాజేష్, పొన్న శివ, జావిద్, రజాక్, చిలగాని శ్రీశాంత్, అక్కెనపల్లి సాయి, హర్షిత, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీ దూకుడు



**హైదరాబాద్, నవంబర్ 9 (మన సాక్షి గొంతుక)**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. శనివారం జరిగిన బీజేపీ ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, బీజేవైఎం తెలంగాణ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూజూబ్లీహిల్స్ బైఎలక్షన్‌లో బీజేపీ ఘంటా మోగిస్తుంది. ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారు. ఈసారి భారీ మెజార్టీతో బీజేపీ గెలుస్తుంది," అన్నారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనకు బీజేపీ అంకితమై పనిచేస్తోందని ఆయన తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయని, ఇప్పుడు ప్రజలు నిజమైన మార్పు కోసం బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు, స్థానిక శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు.



# పద్మావతి సూపర్ మార్కెట్ ప్రారంభం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్ మెట్టు:**రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని అనాజ్ పూర్ రోడ్ లో నూతనంగా స్థాపించిన పద్మావతి సూపర్ మార్కెట్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ మండల మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్ ,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,పద్మావతి సూపర్ మార్కెట్ స్థాపించిన యాజమాన్యం లింగ స్వామి ,వెంకట ప్రసాద్ ,శ్రీనివాస్ లింగం, వారితో పాటు అబ్దుల్లాపూర్ మెట్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర లింగం గౌడ్, పంది పెంటయ్య,అల్లి యాదయ్య ,పాలడుగు నాగార్జున ,సుర్వి పోచయ్య ,నర్సింహ,యాదయ్య పాల్గొన్నారు.

# పాటిబండ్ల జానకమ్మ చిత్రపటానికి ఘన నివాళి



**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్** బోనకల్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాటిబండ్ల సుబ్బారావు మాతృమూర్తి పాటిబండ్ల జానకమ్మ ఇటీవల మృతిచెందగా దశదిన కర్మ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం జానకమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ,జిల్లా నాయకులు వంగాల రామకోటి,గ్రామ నాయకులు వనమా అశోక్,మందడపు వెంకటి,సాదినేని సురేష్ వివిధ పార్టీల నాయకులు వాసిరెడ్డి పురుషోత్తమరావు,చెరుకూరి జగ్గయ్య,చెరుకూరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురం గ్రామంలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్**మధిర మండలం సిరిపురం గ్రామంలో కెవిఆర్ జనరల్ మరియు ఎమర్జెన్సీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనదని నిర్వాహకులు డా.కోట రాంబాబు తెలిపారు.స్త్రీ ప్రసూతి శస్త్ర చికిత్స, ఇన్ఫెర్టిలిటీ నిపుణురాలు డా. యు.హర్షిత మరియు డా.అరుణ కుమారి వైద్య సేవలు అందించగా గర్భిణి స్త్రీలు,వివిధ సమస్యలతో బాద పడుతున్న మహిళలు దాదాపు 150 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నారు అని తెలిపారు.అవసరమైన వారందరికీ ఉచితంగా పొట్ట స్కానింగ్ తీసి రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.కెవిఆర్ హాస్పిటల్ నందు గైనకాలజిస్ట్ వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటున్నారని కావున మధిర పరిసర ప్రాంత ప్రజలు ఈ వైద్య సేవలు వినియోగించుకోవాలని వారు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి,చీదిరాల వెంకటేశ్వరరావు,వనమా పిచ్చయ్య,కంటసాని అప్పారావు,బలవంతపు రాజేష్,కారుమంచి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ సీతారామాలయంలో

# 14వ వార్షికోత్సవం...

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**పాల్వాయి గ్రామ రామాలయంలో ఆదివారం 14వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయి, భక్తి గానాలు, వేదఘోషాల నడుమ వాతావరణం ఆధ్యాత్మికతతో నిండిపోయింది.ఈ సందర్బంగా స్వామివారిని పట్టు వస్త్రాల తోరణాలతో, పుష్పహారాలు, తులసిదళాలతో అద్భుతంగా అలంకరించారు. సీతమ్మవారి శాంతళ్లు, శ్రీరామచంద్రుని దర్శనం, లక్ష్మణుని సహచర్యం, హనుమంతుడి సేవాభావం భక్తుల హృదయాలను హత్తుకునాయి. దేవాలయంలోని వెలుగు, పసిడి వర్ణపు మండపం, పుష్పాల సువాసన కలిసి పండుగ వాతావరణాన్ని మరింత అందంగా మార్చాయి.ఈ ఉత్సవ కార్యక్రమం పూరోహితుడు నిమ్మగడ్డ సత్యనారాయణ శర్మ గారి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. అర్చనలు, అభిషేకాలు, మంగళారతులు నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, కొనసాగాయి.అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం, పెట్టారు గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా హనుమాన్ గాయత్రి మహాయజ్ఞం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం తేనెపల్లి తండాలో ఆదివారం తండాలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో మద్దిమడుగు పీఠాధిపతి హనుమాన్ దీక్ష వ్యవస్థాపకులు కేతావత్ జయరామ్ గురుస్వామి, మద్దిమడుగు ఆలయ ప్రధాన అర్చకులు శివార్చకం వీరయ్య గురు స్వామి ల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ హనుమాన్ గాయత్రి మహా యజ్ఞం నిర్వహించి ఆలయం ముందు ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేశారు.అనంతరం మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆంజనేయ, అయ్యప్ప,దత్తాత్రేయ, స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వడిత్య నాగరాజు గురుస్వామి,వెలుగు యాదయ్య గురుస్వామి,రంజా నాయక్ గురుస్వామి,వడిత్య యాదగిరి గురుస్వామి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ స్పోర్ట్స్ మీట్ లో సత్తా చాటిన జనగామ నారాయణ స్కూల్ విద్యార్థులు



**మన సాక్షి గొంతుక జనగామ జిల్లా**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నారాయణ పాఠశాలలో ఘనంగా వరంగల్ జోనల్ స్థాయిలో నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు కాజీపేట బ్రాంచి లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జోనల్ డి.జి.ఎం. రిజ్వానాఇమ్రాన్, హన్మకొండ ఎం.ఇ.ఓ.నెహ్రూ నాయక్ మరియు ఏ సి పి ప్రశాంత్ రెడ్డి కజిపేట్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక బలాన్ని మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, మరియు సమయస్ఫూర్తి ని కూడా నేర్పుతాయని క్రీడలు మనల్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా, ఒత్తిడిని తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని,క్రీడలలో గెలుపోటములు సహజం, కానీ గెలిచినపుడు సంతోషించడం,నిరాశ చెందకుండా మళ్ళీ ప్రయత్నించడం, ఆటలో నిజమైన స్ఫూర్తిని ప్రదర్శించడం ముఖ్యమని అన్నారు.నేటి యువత క్రీడలలో రాణించడం చాలా అవసరమని క్రీడలలో పాల్గొనడం ద్వారా భారతదేశం క్రీడా రంగంలో ఎదగడానికి సహాయపడుతుందని నేటి క్రీడా పోటీలలో పాల్గొనే ప్రతి ఒక్కరికి నా అభినందనలు. గెలిచినా, ఓడినా అందరూ క్రీడా స్ఫూర్తితో ప్రదర్శించాలని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. జనగామ నారాయణ స్కూల్ విద్యార్థులు జూనియర్ గర్ల్స్, బాయ్స్ స్థాయిలో కొక్కో కబడ్డీ, లో మొదటి బహుమతి సాధించారు.. సీనియర్ గర్ల్స్ లో త్రోబల్ , కబడ్డీ లో రెండో స్థానం, కొక్కో లో మొదటి స్థానంలో అదే విదంగా చెస్ మరియు క్యారమ్స్ లో మొదటి స్థానం, .జూనియర్ రన్నింగ్లో మొదటి స్థానం సాధించారు ..వీరికి ముఖ్య అదితి పి ప్రశాంత్ రెడ్డి ఎసిపి కాజిపేట్ ట్రోఫీ ని బహుకరించి అభినందించారు మరియు డీసీఎం రిజ్వానాఇమ్రాన్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హానా గారు అభినందించారు ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల ప్రిన్సిపాల్ ఫర్హాన, , జోనల్ కో ఆర్డినేటర్ లు ఆకుల సాయికృష్ణ, శ్యామల, శిరీష, అకడమిక్ డీన్ లు విక్రమ్, సాఫ్ట్ స్కిల్ ఉపాధ్యాయులు వీణాకుమారి, ఏవో ఎండి అన్వర్, పి.ఇ.టి. మహేష్, ఉపాధ్యాయులు అఖిల్, శేఖర్,అశోక్ రజిని అనిత, నిఖిత, మరియు నాలుగు బ్రాంచ్ ల విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# కార్తిక వనభోజనాలు హాజరైన శాసనమండలి వైస్ చైర్మన్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు** తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజు ముఖ్యఅతిథిగా హాజరైనారు ఆహ్వానించిన వారు హుజూర్ నగర్ ముదిరాజ్ సంఘం నాయకులుతెలంగాణముదిరాజ్ మహాసభ లు హుజూర్ నగర్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్తీకవన భోజనాలు జరుగుతున్నాయి ఇట్టి వనభోజనాలకు ముఖ్యఅతిథిగా అవహానించబడినవారు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముది రాజు హుజూర్ నగర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ హుజూర్ నగర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు

# సుగుణమ్మ మృతికి పలువురు సంతాపం



**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్**చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన సుగుణమ్మ సుగుణమ్మ రెండు సార్లు ఖమ్మం సమితి సభ్యురాలిగా, నాగులవంచ గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ గా ఎన్నికయ్యారు.తుది శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ –సభ్యురాలిగా సుగుణమ్మ కొనసాగారు.సుగుణమ్మ జాతీయ మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా నాయకురాలిగా రెండు దశాబ్దాల కాలం పాటు వివిధ హోదాలలో పని చేశారు.ఆమె కుమారుడు వంకాయలపాటి సత్యనారాయణ సిపిఐ నుంచి నాగులవంచ ఎంపిటిసిగా ఎన్నికయ్యారు.ఆమెకు ముగ్గురు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే పలువురు సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మత్కపల్లి మార్కెట్ కమిట్ చైర్మన్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,మండల తెలుగుదేశం పార్టీఅధ్యక్షులుతేలుకుంట్లశ్రీనివాసరావు,రిటైర్డ్గెజిటెడ్ప్రధానోపాధ్యాయులుఅంబటిశాంతయ్య,వంకాయలపాటిలచ్చయ్య,అంబటిసైదేశ్వరావు,అంబటివెంకటి,ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్చావ అరుణ్ కుమార్,ఆదర్శ స్కూల్ కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్,బిఆర్ఎస్ నాయకులుపాపినేని రంగారావు,కొల్లి బాబు, సామినేనిబాబురావు,పరిటాల లక్ష్మణ స్వామి,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు,సామినేని అప్పారావు,ఆలస్యం రవి, తోటకురి వెంకటనరసయ్య, కందరబోయిన కొండలరావు, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య,వెచ్చామంగయ్య, శ్రీలంవెంకటేశ్వర్లు,మండేపూడి మదన్,బిజెపి నాయకులు కొండా గోపి,మద్దినేని వెంకటేశ్వర్లు,అంబటి లచ్చయ్య,గించుపల్లిబాలకృష్ణతదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు

**నవంబర్ 9 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)**ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ని మర్యాదపూర్వకంగా కలసి అరుణాచలం శివ స్వామి వారి ప్రసాదం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కానుకుంట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు,

# మెదక్ జిల్లా చేగుంట ప్రఖండలో బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రక్త దాన శిభిరం

**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 9**
మెదక్ జిల్లా చేగుంట ప్రఖండలో కేజీస్, హాస్పిటల్ లో విశ్వహింద్ పరిషత్





బజరంగ్దళ్ ఆధ్వర్యంలో హుతాత్మా దివస్ బజరంగ్దళ్ కొఠారీ సోదరుల బలిదానం, దదీచీ మహర్షి బలిదానాలను స్మరించుకుంటూ సందర్భంగా రక్త దాన శిబిరం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో భజరంగ్ దళ్ కార్యకర్తలు రక్తం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అథిదిగా విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నీల శ్యామ్ పాల్గొన్నారులి మరియు విశ్వహిందూ పరిషత్ చేగుంట ప్రఖండ అధ్యక్షలు సోమ సురేష్ బజరంగ్దళ్ జిల్లా సంయోజక్, భువనగిరి నాగరాజు, దూద రవీందర్, మల్లేష్,, చింతల భూపాల్ , కుమ్మరి నర్సింలు , చిక్కుడు మహేష్ ,బోనగిరి మోహన్, వేణు గౌడ్, మరియు బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికులు ఐక్యమై పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయి



**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్** బోనకల్ మండలం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం ఆదివారం స్థానిక సిపిఎం ఆఫీసు నందు తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య ఆహ్వానితులుగా వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ సిపిఎం కృషి ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యూపీఏ ప్రభుత్వ హయాంలో సాధించామని, ఆ చట్టాన్ని ఇప్పుడు ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తుందని అందులో భాగంగానే కూలీలకు పని దినాలు తగ్గిస్తూ జాబ్ కార్డులు రద్దు చేస్తుందని, ఒకవైపు కమ్యూనిస్టు పాలనలో ఉన్న కేరళ రాష్ట్రంలో అతి పేదరికం నుండి బయటపడి, అక్షరాస్యతలోనూ, డిజిటల్ అక్షరాస్యతలోనూ, ఆర్థిక అభివృద్ధిలోనూ దిన జనాభివృద్ధి చెందుతుంటే దేశంలోనీ ఇతర రాష్ట్రాలు అభివృద్ధిలో వెనకబడుతున్నాయని ఇందుకు కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని దుయపట్టారు.వ్యవసాయ కార్మికులతో పాటు చిరు వృత్తి సంఘాలు ఐక్యమై పోరాడితేనే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని తెలియజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మదిర డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కార్మికులకు ఎటువంటి సమస్య వచ్చిన ఆ గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉండి ఆ సమస్యల పరిష్కారం కొరకై పోరాడాలని,మన దేశంలో ధనవంతులు అత్యధిక ధనవంతులుగాను,పేదవారు మరింత పేదవారుగాను నెట్టివేయబడుతున్నారని అందుకు కార్పొరేటు బూర్జువ పాలకులే కారణమని, అమెరికాలోని న్యూయార్క్ నగరం ఎన్నికలలో ట్రంప్ పార్టీకి ఎలాగైతే అక్కడి ప్రజలు బుద్ధి చెప్పారో మనదేశంలో కూడా కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని ఉద్బోధించారు. వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ కమిటీలు వేయని గ్రామాలలో వెంటనే వేయాలని,వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వాలు వెంటనే మొదలుపెట్టాలని చెప్పారు.ఈ సమావేశంలో సహాయ కార్యదర్శి పిక్కెల సీతారాములు,కొంగర భూషయ్య,ఉప్పర శ్రీను, కొమ్మినేని సీతారాములు, మిరియాల వెంకటకృష్ణ, కుక్కల కోటేశ్వరరావు,చేపూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.